విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 21 మార్చి 2024 8పేజీలు

ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర- రేణిగుంట: జిల్లాకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసి, పీ.ఓ, ఎపీఓ ల శిక్షణ కొరకు వినియోగించనున్న వివిప్యాట్ లను అత్యంత జాగ్రత్తగా సంబంధిత అధికారులు స్ట్రాంగ్ రూంకు తరలించి శిక్షణ నిమిత్తం వాడాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదాము ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్

2లో

శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం

- మొదటిరోజు సీతారామలక్ష్మణులు తెప్పపై విహారం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. తొలిరోజు శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి కనువిందు చేశారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది.

2లో

రాజీనామా చెయ్యలేదు సభ్యత్వం పొందలేదు

వ్యూహం మార్చిన కోనేటి - గందరగోళంలో నియోజకవర్గం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒక్కొక్కసారి ప్రజా ప్రతినిధులు ఎన్నుకొని నియోజకవర్గ సమస్యలను శాసనసభలో విన్నవించుకోవడానికి ఉపయోగపడుతాయి, ప్రజా ఓటుతో అభ్యర్థి పార్టీ గుర్తుతో పోటీ చేసి ఎన్నికైన రాజకీయాల్లో ఓటర్ల మనో భావాలు దెబ్బ తినే విధంగా పార్టీని మోసం చేసేవారికి ఫిరాయింపులు నిరోధక చట్టాన్ని తెచ్చి కాలా అనుగుణంగా సవరణలు చేసిన ప్పటికీ నాయకులు వారు తీరు మార్చు కోకుండా పార్టీలు ఫిరాయిస్తున్న వైనం సత్యవేడు నియోజకవర్గంలో చోటు చేసుకున్నది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రాజకీయం రంజుగా మారింది. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుల ఎత్తులకు ఆశావహులు చిత్తవుతున్నారు. సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నియోజ కవర్గం. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రతిపక్ష పార్టీగా ప్రజల అభివృద్ధి కొరకు, ప్రజా శ్రేయస్సు కొరకు టిడిపి పార్టీ నాయకులు జెండా మోసి మోసపోయామని కొందరు.. పార్టీ కార్యక్రమాలకు డబ్బులు తగలేసి అప్పుల పాలయ్యామని మరి కొందరు రగిలి పోతున్నారు. అధికార పార్టీ ఛీకొట్టిన నేతకు టికెట్ ఎలా ఇస్తారని స్థానిక నేతలు నిలదీస్తున్నారు. మొదటి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని పక్కనపెట్టి నిన్న కాక మొన్న పార్టీలో చేరిన వారికి అసలు పార్టీకే రాజీనామా చేయకు ండా టిడిపి పార్టీ సభ్యత్వం పొందకుండా కండువ కప్పుకునే వ్యక్తిని టిడిపి అభ్యర్థిగా ప్రకటించడంపై జనసేన, బిజెపి, ఉమ్మడి కూటమి పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకి స్తున్నారు, వైకాపా ఎమ్మెల్యే ఆదిమూలం టిడిపి పార్టీ సభ్యత్వం పొందకపోయినా... సత్యవేడు అభ్యర్థిగా ప్రకటించారు చంద్ర బాబు నాయుడు. విజన్ ఉన్న నాయకుడు తీసుకున్న నిర్ణయాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు పూర్తిగా వ్యతిరేకిస్తు న్నారు, వైకాపా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో స్థానిక ప్రజలకు సేవ చేయడంలో విఫలమ య్యారని విమర్శలు ఉన్నాయి, తూతూ మంత్రంగా గడపగడప కార్యక్రమం చేపట్టాడని నివేదికలు అధిష్టానకు వెళ్లడంతో ప్రజా సేవకు అనర్హుడని వైఎస్ఆర్సిపి అధిష్టానం పక్కన పెట్టిందని గుర్తు చేస్తున్నారు, అటువంటి నేతను తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నియమిస్తారని ఆ పార్టీ శ్రేణులు భుజిమెత్తుతున్నారు అని నాలుగేళ్లుగా

2లో

ఎస్సీవీ నాయుడు 'యూ టర్న్'

కూటమి అభ్యర్థిని పునఃపరిశీలించాలని సూచన - తానింకా రేసులో ఉన్నానంటూ ప్రకటన

శ్రీకాళహస్తి రాజకీయాల్లో నయా 'ట్విస్ట్'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఎంపికపై మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు యూటర్న్ తీసుకున్నారు. ప్రస్తుతం ప్రకటించిన కూటమి అభ్యర్థి సమర్థత, విశ్వసనీయతపై ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత, అనుమానాల్నున్నాయని పరోక్ష విమర్శలు చేశారు. 40ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ అనుభవం... ఓ సారి ఎమ్మెల్యేగా తనను తాను నిరూపించుకున్నానని... నా సమర్థత, విశ్వసనీయతను నమ్మి వయస్సు రీత్యా తనకు అవకాశం కల్పించాలంటూ ఎస్సీవీ నాయుడు మీడియా ముఖంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు బుధవారం ఆయన స్వగృహంలో అనుచరులతో కలిసి మీడియా ముందు మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ టిక్కెట్టుపై మొదటి నుంచి తాను ఆశలు పెట్టుకున్నట్లు తెలిపారు. 2019లో జరిగిన తప్పును పునరావృతం కానివ్వనని చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు చెప్పారు. అయితే టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడ్డ తర్వాత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి అధిష్టానం టిక్కెట్టు

2లో

నారా భువనేశ్వరికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - చంద్రగిరి: రాయచోటిలో నిజం గెలవాలి కార్యక్రమం కోసం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఘన స్వాగతం పలికారు. తుమ్మలగుంట పరిధిలో మఠం భూమిలో నిర్మించిన, ఆక్రమించిన అధికార పార్టీ నాయకులు బడా బాబులు జోలికి వెళ్లకుండా మఠం అధికారులు పేదల షెడ్లను పోలీసు జులుంతో తొలగిస్తున్న సందర్భంలో

2

అనుమతి లేనిదే సభలు, ర్యాలీలు నిర్వహించొద్దు

- జిల్లా జాయింట్ కలెక్టర్

వివరాలు 8లో

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - **తిరుపతి :** జిల్లాలో పదవ తరగతి మెయిన్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ ఆకస్మిక తనిఖీ చేశారు.బుధవారం ఉదయం తిరుపతి కలెక్టర్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ముందుగా శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

2

మాజీ మంత్రి ప్రచారాన్ని అడ్డుకున్న అధికారులు

వివరాలు 8లో

ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) మరియు జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గానికి గాను 5 మరియు తిరుపతి నియోజక వర్గానికి గాను 10 వెరసి మొత్తం 15 వివిప్యాట్ లు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కొరకు రీప్లేస్మెంట్ కింద ఈవిఎం గోడౌన్ నుండి సంబంధిత అధికారులు అత్యంత కట్టుదిట్టమైన విధంగా స్ట్రాంగ్ రూం కు నేరుగా తీసుకెళ్లి భద్ర పరచాలని కలెక్టర్ తెలిపారు.గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. బందోబస్తు 24/7 యధావిధిగా కొనసాగాలని సూచించారు. అనంతరం కలెక్టర్ గారు ఇన్స్పెక్షన్ రిజిష్టర్ లో సంతకం చేశారు.ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత, తదితర ఏర్పాట్ల పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి కోదండ రామిరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెప్పోత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ ఏవి ధర్మారెడ్డి, సిఇ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ ఈ శ్రీ జగదీశ్వర్ రెడ్డి, విజిఓలు శ్రీ నంద కిషోర్, శ్రీ గిరిధర్ రావు, శ్రీ బాల్ రెడ్డి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజీనామా చెయ్యలేదు

(మొదటి పేజీ తరువాయి) ఖర్చు చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే హేమలత కుమార్తె డాక్టర్ హెలెన్ అయితే గత ఐదు రోజులుగా నివాసానికే పరిమితమై బోరున విలపిస్తున్నట్లు సమాచారం. సత్యవేడు నియో జకవర్గం లో అసంతృప్తి నేతలు అంతా 'మా పయనం' ఎటు.... మల్లగులాలు పడుతున్నారు, నియోజకవర్గ స్థాయిలో అభిప్రాయ సేకరణ లేకుండా అధిష్టానం తీసుకున్న నిర్ణయం పై పూర్తిగా నాయకులు నిరాశకు గురవుతున్నారు, అనూహ్యంగా వైసీపీ ఎమ్మెల్యే ఆదిమూలం టికెట్ కేటాయించడంపై నియోజకవర్గ స్థాయి నాయకులు జీర్ణించుకోలే కున్నారు. నమ్ముకున్న పార్టీకి పని చేయాలా లేక వైసీపీ ప్రభుత్వంలో తమను ఇబ్బంది పెట్టిన కోనేటి పని చేయకుండా మిన్న కుండేలా... అనే 'మిమాంస'లో టిడిపి నాయకులు కార్యకర్తలు మౌనంగా ఉన్నారు. టిడిపి టికెట్ కేటాయింపు పై అధిష్టానం మీద కొంతమంది నాయకులు కార్యకర్తలు, బహిరంగంగానే విభేదిస్తుంటే మరికొంతమంది నాయకులు పార్టీ నిర్ణయమే శిరోధార్యం అంటూ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన కష్టపడి గెలిపించుకుంటాం అంటున్నారు. కోనేటి ఆదిమూలం ఆయన అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన పేరు చెప్పి ఆయా మండలాలను స్థానిక వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై కక్ష సాధింపు చేపట్టారని అలాంటి వ్యక్తిని ఇప్పుడు భుజాల మీద మోయలేమని జరిగిన పరిణామాలను అధిష్టానం వివరించి చివరి నిమిషం వరకు అభ్యర్థి మార్పు కోసం పోరాడుతామని లేని పక్షంలో స్పష్టమైన హామీ పొందిన తర్వాతే అదృష్టాన్ని నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఒక వర్గం తేల్చి చెబుతున్నారు.. ఏది ఏమైనా అభ్యర్థిని మార్చడంతో ఊహించని స్థితిలో వచ్చిన వ్యతిరేకతతో అధిష్టానం ఏఈ సర్వే చేయబోతోంది అన్న వార్తలు చక్కర్లు కొడుతున్నప్పటికీ ఆది నుండి టిడిపికి కంచుకోటగా ఉన్న సత్యవేడు నియోజకవర్గం సంబంధించిన ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నప్పటికీ అభ్యర్థి మారుతూ వస్తున్న వ్యతిరేకతను తగ్గిస్తూ బలమైన నాయకత్వం కోసం నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలో(ఎస్సి) మాలల ఓటు 33 శాతం ఉన్నది. ఎస్టీ 7 శాతం, బిసి 40 శాతం ఉన్న ఓట్లు ఉన్నాయి.పార్టీ ఫిరాయింపు పై సత్యవేడు ఎమ్మెల్యే వైకాపా పార్టీ సభ్యత్వంతో వైఎస్ఆర్ కుటుంబ సభ్యులుగా ఫ్యాన్ గుర్తుతో ఎన్నికై ఐదు ఏళ్ల పరిపాలనలో ప్రజా సేవలు విఫలమై వ్యక్తిని పక్కన పెట్టడంతో పార్టీని విరాయించి తెలుగుదేశం పార్టీలో కండువ కప్పుకోవడమే కాక పార్టీ సభ్యత్వం పొందకనే అభ్యర్థిగా ప్రకటించుకున్నారు. కానీ పార్టీకి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ కు రాజీనామా పెట్టలేదు టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొందింది, ఆ తర్వాత 1949లో రాజ్యాంగాన్ని పొందింది, ఇది పవిత్రమైన పత్రం మరియు ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగం కూడా. మన స్వతంత్ర దేశం అభివృద్ధి చెందుతూ, ప్రజాస్వామ్యం దిశగా అభివృద్ధి చెందింది, ఇది ఎప్పటికప్పుడు రాజ్యాంగంలోని లోపాలను కూడా ఎత్తిచూపుతుంది అటువంటి లోటుపాట్లను ఎదుర్కోవడానికి, పార్లమెంటు తన బాధ్యతగా నిలబడి, ఎప్పటికప్పుడు రాజ్యాంగాన్ని సవరించింది. ప్రజాస్వామ్యంలో, నియోజకవర్గాల నుండి ప్రతినిధులను ఎన్నుకోవడం చాలా ముఖ్యమైన ప్రక్రియలలో ఒకటి, అలాగే రాజకీయ పార్టీల ఉనికి కూడా. లోక్‌సభ/శాసనసభకు సభ్యుల ఎన్నికల కోసం వివిధ రాజకీయ పార్టీలు వివిధ నియోజకవర్గాల నుండి తమ అభ్యర్థులను ఏర్పాటు చేస్తాయి. ఈ అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థుల కంటే ఎక్కువగా ఎన్నికవుతారు.... రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు తమకు బాగా తెలిసిన ఇతర విషయాల కోసం వ్యూహాత్మకంగా రాజీనామాలు చేసి ప్రత్యర్థి రాజకీయ పార్టీలు చేరడం మనం చూస్తూ ఉంటున్నాం.. తెలుగుదేశం పార్టీ ఈ వ్యక్తిని ఎన్నుకోవడంలో పార్టీలకు ప్రయోజనం చేకూర్చడానికి ఇది వ్యూహం ఉపయోగిస్తున్నట్లు కనిపిస్తుంది అందువల్ల ఫిరాయింపులు దుర్విని ఎదుర్కోవటానికి రాజ్యాంగ సవరణలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. నియోజకవర్గంలో ఏడు మండలాలలో కోనేటి ఆదిమూలం కు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఎన్నికలు ఈ ఏడాది వ్యూహాత్మకంగా కఠినాత్మకంగా ఇరుపార్టీ లు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఉన్నది. నియోజకవర్గ కాస్త గందరగోళంలో నెలకొన్నది.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, ఎఎన్ఎం ఏర్పాటుతో అత్యవసర మందులు ఏర్పాటును పరిశీలించారు. అనంతరం ఎస్వీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని, మరుగు దొడ్లు, త్రాగు నీరు ఏర్పాటు ఉన్నాయా అని అడుగగా అన్ని వసతులు ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి ఉన్నారు.

'యూ టర్న్'

(మొదటి పేజీ తరువాయి) కేటాయించడం బాధ కలిగించిందన్నారు. అయితే టిక్కెట్టు ప్రకటన అనంతరం తాను భవిష్యత్ కార్యాచరణపై శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గాల టీడీపీ కార్యకర్తలతో సమావేశమైనప్పుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తనను కలిసి మద్దతు కోరారని చెప్పారు. ఆయన అభ్యర్థన మేరకు మీడియా ముందుకు వచ్చి అదేవిధంగా చెప్పాల్సి వచ్చిందన్నారు. అంతేకానీ మా ఇద్దరి మధ్య ఎలాంటి ఒడంబడిక జరగలేదని వివరించారు. తన స్నేహితుడి కుమారుడిగా మా ఇంటికి వస్తే అగౌరవపర చకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించానే తప్ప... మా మధ్య ఎలాంటి ఒప్పందం జరగలేదని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కబ్జాలు, రౌడీయిజం పేట్రేగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు సొంత పార్టీలోనే అవమానాలే జరుగుతున్నాయన్నారు. వినుత, చక్రాల ఉష, ముని రాజమ్మ ఉదంతాలను ఉదహరించారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా 38 వేల ఇల్లు నిర్మించి ఇచ్చానని... 45 వేల ఇళ్లకు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఏనాడూ ఏ పార్టీ కార్యకర్తలపై హింసకు, దాడులకు పాల్పడలేదన్నారు. అయితే నేటి శ్రీకాళహస్తి రాజకీయాన్ని తలుచుకుంటే భయం వేస్తోందన్నారు. భవిష్యత్తుపై బెంగ పుడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయంలో ఎన్నో గ్రామాలకు ఆలయ నిర్మాణాలకు దానధర్మాలు చేశానే తప్ప... ఏనాడు దోచుకుని దాచుకోలేదన్నారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం కారణంగా కూటమి అభ్యర్థుల విషయంలో శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, తిరుపతి నియోజకవర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోం దని... చంద్రబాబునాయుడు పునః పరిశీలించాలని కోరారు. వయసు రీత్యా తనకు ఎమ్మెల్యేగా చివరి అవకాశం కల్పించా లని... తదనంతరం తాను రాజకీయాల్లో నుంచి శాశ్వతంగా తప్పుకోనున్నట్లు ప్రకటించారు. తన అభ్యర్థిత్వంపై అనుచరవర్గంతో కలిసి త్వరలో చంద్రబాబును కలవనున్నానని... అనంతరం తన తుది నిర్ణయాన్ని మీడియా ముఖ్యంగా వెల్లడిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, స్కిట్ మాజీ చైర్మన్ గురుదశరథన్, సత్రవాడ ప్రవీణ్, ఎస్వీవి దిలీప్ నాయుడు, నారాయణ యాదవ్, ప్రభాకర్ నాయుడు, మాధవరెడ్డి, హరిబాబు నాయుడు, భాస్కర్ నాయుడు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘనస్వాగతం

(మొదటి పేజీ తరువాయి) పేదల పక్షాన నిలబడి పోరాటం సాగిస్తున్న సమయంలో పోలీసుల తోపులాటలో గాయాలైన పులివర్తి సుధారెడ్డిని నారాభువనేశ్వరి పరామర్శించారు. ఏ.రంగంపేట, భాకరాపేట, మార్గంలో రాయచోటి బయలుదేరిన ఆమె కూడలిలో గుమికూడిన పార్టీ నేతలకు, మహిళలుకు అభివాదం తెలిపారు. నారా భువనేశ్వరి రాయచోటి పర్యటనను తెలుసుకున్న తెలుగింటి ఆడపడుచులు ఆమెకు మంగళ హారతులు పట్టి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : 18 సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి తెలిపారు.అందులో భాగంగా బుధవారం పురపాలకసంఘము నందు మెప్మా డిపార్టుమెంటు వారి ఆధ్వర్యంలో వార్డు సచివాలయము ల యందు ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు రాభోవు ఎన్నిల నిమిత్తం ప్రజలను చైతన్య పరచుటకు గాను, ప్రజలు ఎన్నికల జరుగు తేది నాడు వారి ఓటును సద్వినియోగం చేసుకోవడం గాను వారిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు.మెప్మా డిపార్టుమెంటు వారు ముగ్గులు వేసి ప్రజలకు ఓటు హక్కు గురించి వివరించారు.ఈ ర్యాలీ నందు అందరూ బిఎల్వోలు మరియు ఇతర వార్డు సచివా యాల సెక్రటరీలు మరియు మెప్మా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమ నింబదనలు పాటించాలి

: రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్



విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగరం ఎలక్షన్ కమిషన్ రూపొందించిన ఎన్నికల నియమ నిమబందనలను అన్ని రాజకీయ పార్టీలు తప్పని సరిగా పాటించాలని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలియజేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేం దుకు అన్ని పార్టీలు సహకరించాలని, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే ఎన్నికల కమిషన్ చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటుందని తిరుపతి రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు రిట్నరింగ్ అధికారులు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణా రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఎస్పీ సురేంద్ర రెడ్డి, సి.ఐ జయ నాయక్, డిటి జీవన్ పాల్గొన్నారు.

పేటలో జోరుగా ఇరు పార్టీలలోకి వలసలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో ఎన్నికల వేడి రోజుకి పెరుగుతుంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి,తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ ఆధ్వర్యంలో బుధవారం వందలాది మంది వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు.బుధవారం స్థానిక శ్రీనివాస కళ్యాణమండపం నందు తిరుపతి మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ సీనియర్ నాయకులు గంగాప్రసాద్,ఎస్ విజయభాస్కర్ రెడ్డి, గూడూరు రవి ప్రభావతమ్మ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరనున్న కార్యకర్తలను స్వాగతించారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ నుంచి 200 మంది కార్యకర్తలు,మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో అమర గార్డెన్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం వందమంది కి పైగా స్థానికంగా స్థిరపడిన మార్వాడీలు, స్థానిక శాసనసభ్యులు కిలివేటి.సంజీవయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వీరందరూ ఓటింగ్ రోజు వరకు అదే పార్టీలో కొనసాగుతారా అనేది అంతుచిక్కని ప్రశ్న.

తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని పెద్ద గెరిగ పల్లి చిన్న గెరిగ పల్లి గ్రామాలకు చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు ప్రవీణ్ తదితరులు కుప్పం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం, నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్ ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి ల సమక్షంలో బుధవారం తెలుగు దేశం పార్టీ లో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని బాబు హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, మాజీ సర్పంచ్ మహ్మద్ రఫీ, గంట్లప్ప గౌడు, వెంకటాచలం, విశ్వనాథ్ నాయుడు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

అరూర్లో టిడిపి తిరుగుబాటు నాయకుడు

జెడిఆర్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం పేరును రాష్ట్ర హైకమాండ్ ప్రకటించిన నేపథ్యంలో ఇక్కడ నాయకుల్లోను, కార్యకర్తల్లోనూ అసంతృప్తి రగులుతోంది.ఈ క్రమంలో గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జెడి రాజశేఖర్ తదనంతరం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు.అయితే వైఎస్ఆర్సిపిలో సత్యవేడు ఎమ్మెల్యేగా కొనసాగిన అధికార పక్షం చెందిన కోనేటి ఆదిమూలంకు ఈసారి వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే సీటు కేటాయించడంలో మొండి చేయి చూపడంతో ఆయన టిడిపి రాష్ట్ర నేతలకు టచ్లోకి రావడం, టిడిపి సత్యవేడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం పేరును ప్రకటించడంతో ఇక్కడ రాజకీయ వాతా వరణం వేడెక్కింది. దీంతో జెడి రాజశేఖర్ తిరుగుబాటు జెండా ఎగరవేశారు.ఈ నేపథ్యంలోనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలన్న సంకల్పంతో ఎన్నికల ప్రచారానికి తెర తీశారు.ఇందులో భాగంగానే బుధవారం సత్యవేడు మండలం ఆరూరు గ్రామంలో టిడిపి తిరుగుబాటు నాయ కుడు జెడి రాజశేఖర్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సత్యవేడు టిడిపి నాయకులు లోకయ్య రెడ్డి,రాధాకృష్ణ,శివయ్య, బాబు,పామమ్ జి వాసు,హేమ భూషణం,కోనయ్య,కేవిబి పురం మండలానికి చెందిన రామచంద్రయ్య, మోహన్,తేజ యాదవ్ తదితరులు వెంటరాగా నియోజవర్గ టిడిపి తిరుగుబాటు నాయకుడు జెడి రాజశేఖర్, సతీమణి సుగుణమ్మ,కుమార్తెలు మౌనిక,మేఘనతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.ఇంటింటికి వెళ్లి తమకు కేటాయించే గుర్తుపై ఓటు వేసే గెలిపించాలని అభ్యర్థించారు.ఈ నేపథ్యంలో జెడి రాజశేఖర్ కు ఆరుగురు ప్రజలు పలువురు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికి మహిళలు కొబ్బరికాయలు కొట్టి దిష్టి తీయించారు.

ఎంపీ, ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి పనిచేద్దాం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలోని మూడవ వార్డులో వార్డు కౌన్సిలర్ మమతా లక్ష్మణ్ రాజు ఆధ్వర్యంలో వైసీపీ ఎన్నికల ప్రచారం బుధవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాషా పాల్గొని ఇంటింటా వెళుతూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందించిన వైయస్సార్ పార్టీకి ప్రజలంతా ఏకపక్షంగా రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రజలకు సంక్షేమ అభివృద్ధి నేరుగా అందించడం కోసం మా ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు వార్డు పరిధిలో నిధులు సమకూర్చిన రాష్ట్ర మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరుతున్నామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుండి ఎన్నికలు అయ్యేంతవరకు సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని కోరడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మేమంతా కష్టపడి పని చేస్తామని మున్సిపల్ చైర్మన్ హలీం భాషకు జేజేలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం మేర్లపాకకు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేశారు. మాజీ జడ్పీటీసీ రాణెమ్మ, మాజీ ఎంపీటీసీ సుహాసిని, మాజీ సర్పంచ్ మల్లీశ్వరి, వైసీపీ నేతలు కోటేశ్వరరావు, సురేంద్రతో పాటు సుమారు 250మంది టీడీపీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన విజయానికి కృషి చేయాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వారికి విజ్ఞప్తిచేశారు. ఏర్పేడు మండలం నుంచి పైసీపీ నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతుండటంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపడుతోంది.

సేవాతత్పరుడు మగ్ధూమ్ : మేరిగ

ఎంఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 786 మందికి చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : సేవా తత్పరుడు మగ్ధూమ్ మొహిద్దీన్ అని ఎమ్మెల్సీ, వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో మహమ్మద్ ఫకృద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 786 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరిగ మురళీధర్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా మగ్ధూమ్ మొహిద్దీన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. తండ్రి పేరుతో ట్రస్ట్ స్థాపించి ఆపన్నులను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఓ వైపు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూనే మరోవైపు వైసీపీ బలోపేతానికి, మైనారిటీలలో ఐక్యతకు దోహదపడుతున్నారని కొని యాడారు. సామాజిక సేవకు కోటీశ్వరులై ఉండాల్సిన అవసరం లేదని, గొప్ప మనసుంటే చాలని చక్కటి నిదర్శనం మగ్ధూమ్ చేస్తున్న సేవలేనన్నారు. వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మగ్ధూమ్ ను స్ఫూర్తిగా తీసుకుని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆకాంక్షించారు తనకు ఉన్నం తలో నిరుపేదలకు కోసం తరచూ ఏదో ఒకటి సేవా కార్యక్రమాలను చేస్తూనే వుంటాడని అన్నారు,భవిష్యత్తులో ఇంకా సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు. వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆపన్నులను ఉన్నంతలో ఆదుకోవాలనే తపన కలిగిన వ్యక్తి మగ్ధూమ్ భాయ్ అన్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మగ్ధూమ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మైనారిటీలకు మేలు చేసే ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీకి ఓటు వేసి గూడూరులో మేరిగ మురళిని ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మైనారిటీలపై ఉందన్నారు. ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసీపీ అధికార ప్రతినిధి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకో వాలనే లక్ష్యంతో తన తండ్రి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలంది స్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ట్రస్ట్ తరపున క్రమం తప్పకుం డా రంజాన్ మాసంలో సొంత నిధులతో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథుల చేతులమీదుగా నిరుపేద మహిళ లకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్ధూమ్, బాబు రెడ్డి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎండీ. సర్తాజ్, అన్వర్ బాష, వైసీపీ మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ కాలేషా, అల్తాఫ్, షేక్ బాబు, షబ్బీర్, యస్థాని, గోల్డెన్ గౌస్, సంధాని, అబ్దుల్లా, అర్షద్, కరీముల్లా, ఇమ్రాన్, అమృద్దీన్, గయాజ్ పలువురు పట్టణ మైనారిటీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన ఎలక్ట్రికల్ యూనియన్ నేతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం ఎలక్ట్రికల్ యూనియన్ నేతలు పలువురు బుధవారం టీడీపీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో శివ, విజయ్ కుమార్, నవీన్ కుమార్, హరి, సురేష్, శ్రీనివాస్, మురళి, సురేష్, యుగంధర్, భాస్కర్, మణి, జీవ, సుధా, ప్రసాద్, బాబ్జితో పాటు సుమారు వంద మంది వారి మిత్రబృందం ఉన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం 19వ వార్డుకు చెందిన పలువురు బుధవారం టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ వీరికి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తన కుమారుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. టీడీపీలో చేరిన వారిలో మునిరాజా, కృష్ణ, నరేష్, రాణెమ్మ, డి. కృష్ణతో పాటు సుమారు వంద కుటుంబాల వారు ఉన్నారు.

వైసిపిని వీడి టిడిపిలోకి నీలకంఠ చౌదరి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని కమ్మపల్లి గణేశ్వరపురం పంచాయితీల్లో వైసీపీ నేతలు ఆ పార్టీని వీడి సొంత గూటికి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం వైసిపి నేత టిడిపి మాజీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు నీలకంఠం చౌదరి తన అనుచరులు కె.భాస్కర్ నాయుడు, గణేశ్వరపురం కి చెందిన కె. బాబు నాయుడు, లింగమనాయుడు కండ్రిగకు చెందిన సుధాకర్ నాయుడు లతో కలిసి టిడిపి చేరారు వారికి చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు అనంతరం సిద్దేశ్వర ఎస్టీ కాలనీ కి చెందిన 10 కుటుంబాలు టిడిపిలో చేరారు ఈసందర్భంగా నీలకంఠ చౌదరి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం కొన్ని అనివార్యం కారణాలు వలనటిడిపి వీడి వైయస్సార్ సిపి లో చేరడం జరిగిందన్నారు ఆ పార్టీ లో ఇమడలేక కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనక మౌనం వహించి ఉన్నానన్నారు పులివర్తి నాని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నారని ఆయన పోరాట స్ఫూర్తితోనే పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. చంద్రగిరిలో నాని గెలుపు కోసం అందరితో కలిసి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఈరోజు తెలుగుదేశం పార్టీ లో ఉన్న కుటుంబ సభ్యులు కొన్ని కారణాలు వెళ్లి తిరిగి సొంత గూటికి చేరారని తెలిపారు. వారికి సముచిత ?స్థానం కల్పిస్తామని తెలిపారు ముఖ్యంగా మనం ఆలోచించండి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు ఫస్ట్ టైం గెలిచినప్పుడు ఏమన్నారు రూలింగ్ లేదన్నాడు అభివృద్ధి జరగలేదని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు మొండి చెయ్యి చూపారని తెలిపారు రెండో సారి వైయస్సార్ సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాల్లో వేలకోట్లు సంపాదించారని తెలిపారు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు బిసి ఎస్సీలకు సూపర్ 6 ద్వారా భరోసా ఉంటుందని అన్నారు మండలం లో ఒకరిద్దరు మాత్రమే సంపాదించారని మా నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు అనంతరం నీలకంఠ చౌదరి చిత్తూరు పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు గా ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు చిన్నబాబు, ఉమాపతి నాయుడు, చేకూరి జనార్ధన్ చౌదరి,గిరి బాబు, హేమాంబధరావు, మధుసూదన్ రెడ్డి,కొట్టే నరసింహా రెడ్డి, బిజెపి నాయకులు జనార్ధన్ చౌదరి, టిడిపి నాయకులు సాయి ప్రసాద్ రెడ్డి, కొల్లం గుంట ముని రామిరెడ్డి, బొల్లి పల్లి వసంతనాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనంజయ రెడ్డి,డి హరిప్రసాద్,సి రవి, ఓరుగంటి మునెయ్య,సుబ్రహ్మణ్యం యాదవ్, దినేష్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ యువత

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డు, 8వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నేతలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తన విజయానికి కృషి చేయాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వారిని కోరారు. టీడీపీలో చేరిన వారిలో 20వ వార్డుకు చెందిన సాయి శివారెడ్డి , కొల్లంగుంట మణికుమార్, పోకల క్రాంతి, హరీష్, కోల్లంగుంట సుబ్రహ్మణ్యం, తపాల ప్రసాద్ , కనిగిరి ముని చంద్ర, కునాటి ప్రదీప్, బిరంజి సాయి కిరణ్, మప్పేటి ముఖేష్, కమలాపురం పరమేష్, చింతలపూడి కిషోర్ కుమార్, దేవరకొండ చైతు, మీర్జా వలి, జక్కల హేమంత్, పవన్, తంగవేలు, పేట వెంకటేశ్వర్లు, బుర్ర యుగంధర్, తోమూరు ముని శేఖర్, కైలాసం దయాకర్, పుదురు చరణ్, తల్లం పవన్, యుగంధర్, పుదూరు సురే ంద్ర, మంగళంపాడు యోగేశ్వర్... 8వ వార్డు నుంచి దొరస్వామి, గోపాలయ్య, మల్లికార్జున్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, ఈశ్వరయ్య, బాషా, చెంచుకిరణ్, మోహిత్ కార్తీక్, మధు, వరుణ్ సాయి, సాయి, ధనుష్, కార్తికేయ, గురుసాయి, హరి, కార్తీక్, ముకేశ్, సుజిత్, మణికంఠ తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ అధ్యక్షుడు పదవికి ఎంపికపై హర్షం

విశాలాంధ్ర- గంగాధరనెల్లూరు : చిత్తూరు పార్లమెంటు టీడీపీ కొత్త అధ్యక్షుడుగా బీసీ నేత అయిన సీ.ఆర్.రాజన్ ఎంపిక చేయడం పై గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి బీసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా తిరుచానూరులో సీ.ఆర్.రాజన్ కు జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, నియో జకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురసాల కిషన్ చంద్, మాజీ సర్పంచ్ వరదరాజులు, నెల్లెపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ లు కలిసి రాజన్‌కు పూల మాల వేసి,శాలువ కప్పి ఘన సన్మానం చేశారు. టీడీపీ తోనే రాజకీయంగా, సామాజికంగా బీసీలకు సమన్యాయంతో గౌరవం లభించిందని పేర్కొన్నారు.

ప్రాచ్య పరిశోధన సంస్థ అపూర్వ సాంస్కృతిక కేంద్రం

: ఆచార్య రాకేశ్ మోహన్ జోషి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఓ ఆర్ ఐ ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్మెంట్ , బెంగుళూరు , డైరెక్టర్ ఆచార్య రాకేశ్ మోహన్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపూర్వ తాళపత్ర సంపద తనని ఆశ్చర్య చకితుని చేసిందని, భారతీయ సంస్కృతి ఒక చోట రాశి పోసినట్లుగా గ్రంథా లయం వుందని అన్నారు. గ్రంథాలయంలోకి వివిధ లిపులను పరీక్షించి , కన్నడ తాళపత్రా న్ని చదివి సంతోషించాడు. సంస్థ సంచాలకులు ఆచార్య పి సి వెంకటేశ్వర్లు , రీసెర్చి డెవలప్ మెంట్ డీన్ ఆచార్య విజయభాస్కర రావు వీరికి సంస్థ ప్రాముఖ్యతను వివరించారు.

ఏకలవ్యకు అనారోగ్యం

- ఆసుపత్రి పాలైన విద్యార్థులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- క్రమశిక్షణకు మారుపేరు రుచికి సుచికి శుభ్రతకు ప్రాధాన్యమిచ్చే పాఠశాలలో అనారోగ్యంతో విద్యార్థులు నలిగిపో తున్న వైనం పేద విద్యార్థుల పేదరిక నిర్మూలన కొరకు గిరిజనుల భవిష్యత్తు కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏకలవ్య గురు కుల పాఠశాల ద్వారా విద్యాభివృద్ధితో గిరిజన పిల్లలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రవేశపెట్టిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యంతో కూనరిలు ్లతున్న సంఘటన బుధవారం చోటు చేసుకున్నది. మండలంలోని కనమనంబేడు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన ఆహారం ఇవ్వకపోవడమే కాక సరే నీ వస తులు లేక సౌకర్యాల లేమి పారిశుధ్య లోపంతో పరిసరాల అపరిశు భ్రత తో విద్యార్థులు విషజ్వరాల బారినపడి ఆస్పత్రి పాలౌతు న్నారు. వివరాల్లోకి వెళితే గురకుల పాఠశాలలో భోజన మెనూ సరిగా పాటించకపోవడంతో ప్రతిరోజు అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రైవేట్ ఆటో ద్వారా పాఠశాల సిబ్బంది వైద్యం కొరకు తీసుకొస్తుంటారు. విద్యార్థులు విష జ్వరాల బారిన పడ్డారు. పట్టించుకోవాల్సిన ప్రిన్సి పాల్ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల కు పాఠశాలలో ఏం జరుగుతుందో తెలుసు కోవా లంటే సమాచారం బయటకు పొక్కదు పాఠశా లలో ఏమిజరుగుతుందో కూడా తెలియని దుస్థితి. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో గిరిజన విద్యార్థుల ఆరోగ్యం కొరకు చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నారా భువనేశ్వరిని కలిసిన దగ్గుమళ్ల ప్రసాద్‌రావు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఆశావహ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరుని కలిశారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన డానికి తిరుపతి విమానాశ్రయానికి విచ్చేసిన ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి మరో అవకాశం ఇవ్వండి

-బియ్యపు శ్రీవాణిరెడ్డి

విశాలాంధ్ర -తొట్టంబేడు: వైసీపీకి మరో అవకాశం ఇవ్వాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం కంచనపల్లి, కంచనపల్లి దళిత వాడ, గిరిజనకాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేస్తున్న తన భర్త బియ్యపు మధు సూదనరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈమె వెంట తొట్టంబేడు మండల అధ్య క్షుడుఉన్నం వాసుదేవ నాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మతదితరులుపాల్గొన్నారు

విపిఆర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన గూడూరు ముఖ్య నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు పార్లమెంట్ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సమక్షంలో చెన్నూరుకు చెందిన పలువురు ముఖ్య నాయకులు బుధవారం టీడీపీలో చేరారు. నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న వారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్ లను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు అల్లూరు కరుణాకర్‌రెడ్డి, యల్లసిరి శ్రీనివాసు లురెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ముప్పాల సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, యదనపర్తి జనార్ధన్‌రెడ్డి, కందలి దశరథరామిరెడ్డి, మురళీ రెడ్డి, శేషిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రహంతుల్లా, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ వేమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రె ఒడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి నెల్లూరు జిల్లాను అభివృద్ధి చేయగల సత్తా ఒక్క విపిఆర్ కే ఉందన్నారు. ప్రజలందరూ గమనించి మన అందరి నాయకుడిగా వేమిరెడ్డి విజయానికి కృషి చేయాలని సూచించారు. అలాగే గూడూరు ఎమ్మెల్యేగా పాశం సునీల్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి

- బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వది ంచాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటిం టికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె తొట్టంబేడు మండలం కారాకొల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి బొజ్జల రిషితారెడ్డి ప్రజలకు వివరించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలంటే కూటమికి అండగా నిలవాలని కోరారు. తన మామ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని గురించి ప్రజలకు గుర్తు చేశారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపిస్తే అంతకు తన తండ్రిలా పాలన చేస్తారన్నారు. కాగా జనసేన నాయకులు ప్రచారంలో పాల్గొని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇన్ ఛార్జి గాలి చలపతినాయుడు, మునిరాజానాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, జయచంద్రనాయుడు, చెంచయ్యానా యుడు, రవీంద్ర నాథరెడ్డి, ముని రత్నం, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జనసేన నాయకులు కొట్టే సాయి, మహేష్, జడ్పీటీసీ తిరుమలయ్య, గ్రామ నాయకులు రామకృష్ణమ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, శ్రీధర్ నాయుడు, కుమార్ నాయుడు, ఎల్లయ్య, వెంకటరమణ, రమేష్, వెంకటరమణ, బత్తి నాయుడు, మురళి నాయుడు, లీలామోహన్, అల్లం మణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

786 రఫీ ఆధ్వర్యంలో తెదేపాలో చేరిన వైసిపి కార్యకర్తలు

విశాలాంధ్ర - నాయుడుపేటరూరల్: నాయుడుపేట పట్టణంలో సుమారు 500 మంది వైసీపీ కార్యకర్తలు మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్, సూళ్లూరుపేట నియోజకవర్గం తెదేపా బాధ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కొండెపాటి గంగా ప్రసాద్ వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ రఫీ తన అనుచరులను తెదేపా పార్టీలో చేర్చడం ఆనందంగా ఉందని, అదేవిధంగా రఫీని తమ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని, నియోజకవర్గంలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని, పార్టీలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో బాగా చదువుకున్న అభ్యర్థులను ఎంచుకున్నారని, అందులో భాగంగానే సూళ్లూరుపేట నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గా డాక్టర్ నెలవల విజయశ్రీని ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశగా 786 రఫీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ప్రభావతమ్మ, మైలారి రాజశేఖర్, వసల గంగా ప్రసాద్, అవధానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి

- అసిస్టెంట్ డైరెక్టర్ త్యాగరాజు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మలేరియా వ్యాధి నివారణ పై అవగాహన కల్పించాలని జిల్లా ఆరోగ్య అసిస్టెంట్ డైరెక్టర్ జోన్ అధికారి బి త్యాగరాజు అన్నారు, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జోన్ అధికారి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రికార్డులు పరిశీలించారు. సిబ్బంది సంఖ్య పై ఆరా తీశారు, వైద్యాధికారి మాధవితో మాట్లాడుతూ, మండలంలో వాతావరణ మార్పుల వలన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధుల ద్వారా ప్రబలే జ్వరాలు నుండి సామాన్య ప్రజలను ఆరోగ్యవంతులు గా చేయాలన్నారు, ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న జరుపుకోబడుతుంది. ఏదైనా ఇతర ఆరోగ్య అవగాహన ప్రచారంలానే మలేరియా వారిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా ల్యాబ్ స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేను వెంట సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం : విద్యార్థులు చిన్నతనం నుంచి సంపూర్ణ పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు అవతారని మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్లు పేర్కొన్నారు.బుధవారం స్థానిక లక్ష్మీ నరసింహ హైస్కూల్లో విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ జరిపారు.ఈ కార్యక్రమానికి విద్యశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ పరిశీలించి అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ దిలీప్ కుమార్,డైరెక్టర్లు ధనంజయ రెడ్డి,వెంకటేష్, పురుషోత్తంలో విద్యార్థులను అభినందించి ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ మహేశ్వర్ రాజు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధే టిడిపి లక్ష్యం

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ సంక్షేమం : టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని వార్డుల అభివృద్ధి తెలుగు దేశం పార్టీ లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికి అందరికి లబ్ధి చేకూరు తుందని, అందుకు మనమందరం కలిసి త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని తెదేపా పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ ఓటర్లను కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 33 వ వార్డు ప్రాజెక్టు వీధిలో బుధవారం పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ పేటుపాకం అర్ముగం ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. సూపర్ సిక్స్ పథకాల వలన కలుగు ప్రయో జనాలను వివరించి, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా భాగంగా పట్టణ అధ్యక్షులు విజయకుమార్ వార్డు సమస్యలు మహిళల ద్వారా తెలుసుకుని తక్షణమే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మీరు చెప్పినటువంటి మురికి కాలువ సమస్యలు, మంచినీటి కుళాయి సమస్యలు, టిట్కోఇండ్ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాండ్ల, తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, శివారెడ్డి, రాజేష్, ఉదయ్, నారాయణస్వామి, కనికాచలం, అములు, జ్యోతి, వాణి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను

ప్రతి ఒక్కరూ పాటించాలి

- రిటర్నింగ్ అధికారి మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని తసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మసుదన్ రెడ్డి రూట్ ఆఫీసర్స్ తో సెక్టోర్ ఆఫీసర్స్ ఎన్నికల నిబంధనలపై సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధన మేరకు పనిచేయాలని సూచించడం జరిగింది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే ఎంతటి అధికా రినైనా సహించేది లేదని వారిని సస్పెండ్ చేయడం జరుగుతుం దన్నారు జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్ ఇదివరకే జిల్లాలో ఎన్నికలు నిబంధన ఉల్లంఘి oచిన కాంట్రాక్టు ఉద్యోగులు గాని వాలంటీర్లు గాని సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు ఎన్నికల నియమాలు మేరకు ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు విధుల్లో ఉన్నవారు 165 పోలింగ్ స్టేషన్కు సంబంధించిన అన్ని వివరాలను రిటర్నింగ్ అధికారైన నాకు అందించాలన్నారు.

పార్థసారధిరెడ్డికే మా మద్దతు

:ధనంజయ గౌడు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: కాంగ్రెస్ పార్టీ పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్థసారధి రెడ్డి నే ఎంపిక చేయాలని బైరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి ధనుంజయ గౌడు (డాన్) కోరుతు న్నారు. 2014 20 19 ఎన్నికలలో పార్టీకి ఆదరణ లేనప్పటికీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా షర్మిల నియామకం జరగడంతో పార్టీకి కొంత ఆదరణ లభిస్తుందని, దీంతో నూతన అభ్యర్థులు ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడుతు న్నారని అన్నారు. పార్థసారధి రెడ్డికి పలమనేరు ఎమ్మెల్యేగా పోటీ చేసే అర్థ బలము, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం లో తగిన ప్రాధాన్యత, కార్యకర్తల, నాయకుల సహకారం మెండుగా ఉన్నాయని అన్నారు. ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభిస్తే తామందరూ ఆయన గెలుపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వ యంతో పనిచేసి పార్టీ కోసం కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన పార్థసారధి రెడ్డికి మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు.

కష్టపడిన వారికి టిక్కెట్లు ఇచ్చుంటే బాగుండేది

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ పార్టీ కోసం కష్టపడిన వారికి ఇస్తుంటే బాగుండేదని అలా కాకుండా ఒక కాంట్రాక్టర్ చెప్పిన వారికి టికెట్లు ఇవ్వడం దారుణమని సుమారు 63% బీసీ కులాల లో ఎవరికైనా ఈ అసెంబ్లీ సీట్లు ఇచ్చి ఉండాల్సి ఉందని జిల్లాలో ఒక్క బీసీ కూడా టికెట్ ఇవ్వకు ండా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం దారుణమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొ లిగల మస్తాన్ యాదవ్ స్థానిక పాలకేంద్రం సెంటర్లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇప్పుడు పార్టీ నిర్ణయించిన టిడిపి అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ అంటే తమకేమీ ద్వేషం లేదని ఆమె వెంకటగిరి ఆడపడుచు అని ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని మొదటినుంచి ఇక్కడ పార్టీ కోసం కష్టపడిన పురుగుండ రామకృష్ణ గాని తనకు గాని ఇచ్చి ఉండాల్సి ఉందని అలా కాకుండా కొత్తవారిని ఎంపిక చేయడం కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని బీఫామ్ ఇచ్చే అంతవరకు అభ్యర్థిని మార్చుకునే అవకాశం ఉంటుందని కొద్ది రోజులు అధిష్టానం నిర్ణయం కోసం వేచి చూస్తానని అప్పటికి అధిష్టానం తన నిర్ణయం మార్చుకోకపోతే కార్యకర్తలు నాయకులతో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు గతంలో సినీనటి శారదకు వెంకటగిరి టికెట్ ను కేటాయించి బీసీల పట్ల తెలుగుదేశం పార్టీ తమ ప్రేమను చూపారు అలాంటిది స్థానికుడిగా పార్టీ కోసం కష్టపడుతూ వెంకటగిరి అభివృద్ధి కోసం పుట్టిన ఊరుకు ఏదో చేయాలని తపనతో ఇక్కడికి అనేక వైవిధ ప్రయాసలు ఓర్చుకొని అనేక కష్టాలు పడుతూ పార్టీని నడిపిస్తుంటే టికెట్ ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

పనిభారాన్ని తగ్గించి కార్మికుల సంఖ్యను పెంచాలి
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి ఏరియా హాస్పిటల్ లో పనిచేసేటువంటి పారిశుద్ధ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు ఇచ్చి పని భారాన్ని తగ్గించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శానిటేషన్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం ఏరియా హాస్పిటల్ కార్యదర్శి యం నగోమీ అధ్యక్షతన ఈరోజు నగిరి ఏరియా హాస్పిటల్ (సూపర్డెంట్) వైద్యాధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేటువంటి పారిశుద్ధ కార్మికులకు ప్రతి నెల జీతాలు ఇచ్చే కార్మికుల ఆదుకోవాలని ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించుకున్న ప్రభుత్వం గానీ సంబంధించిన కాంట్రాక్టర్ గాని స్పందించకపోవడం దారుణం. జిల్లా వైద్యాధికారులు ఇప్పటికైనా స్పందించి జిల్లాలో పనిచేసేటువంటి హాస్పిటల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని ఏఐటీయు సిగా డిమాండ్ చేస్తున్నాము. పెండింగ్లో మూడు నెలల జీతాలను ఇవ్వాలని కోరారు. కార్మికులగా ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ కార్మికుల పనిచేస్తున్నారు జీతాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సంబంధించిన కాంట్రాక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. నగిరి ఏరియా హాస్పిటల్ లో పనిచేయు కార్మిక సంఖ్య తక్కువగా ఉన్నందున పదిమంది కార్మికులను కావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక సంఖ్య పెంచేంతవరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు నగరి ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ ప్రభావతి వినతిపత్రం అందజేశారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధించిన కాంట్రాక్టర్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హాస్పిటల్లో కార్మిక సంఖ్య పెంచే విధంగాసంబంధించిన జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటియుసి సిసీనియర్ నాయకులు వెలన్ రాజేష్ ఏరియా హాస్పిటల్ యూనియన్ కార్యదర్శి నగోమి, అమ్ములు,సుమతి,శాంతి రూతు, మళ్ళికమ్మ రాజేశ్వరీ అముధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో రాబోవు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ను ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి తెలుపుతూ ఎమ్మెల్యే, ఎం.పి.ఎన్నికల్లో తమ ఓటు ను ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బుధవారం నాడు 6 గ్రామ పంచాయతీ లలో ప్రచారం నిర్వహించి పూర్తి గావించారు. బుధవారం మండలంలో మిగిలిన గ్రామపంచాయతీ లలో నిర్వహించాలని పెద్దిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎం.పి .రెడ్డెప్ప, పుంగనూరు ఎన్నికల పరిశీలకులు జింక, చలపతి వైకాపా మండల అధ్యక్షుడు గంగాధర్ రాయల్, నాగభూషణం రెడ్డి, ఈశ్వరయ్య, ప్రభాకర్, మోహన్, నాగేశ్వరరావు, ఝాన్సీలక్ష్మి, ఐల సురేంద్ర, శీలం భాస్కర్ స్థానిక సర్పంచ్ లు, ఎం.పి టీ సీ లు, మైనార్టీ లు, అభిమానులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సదుంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర - సదుం : పుంగనూరు నియోజకవర్గం సదుం పంచాయతీ నుండి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి , మిథున్ రెడ్డి మద్దతుగా మొదలైనఎన్నికల ప్రచారం. చౌడేశ్వరి అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి , సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి , ఎంపీపీ ఎల్లప్ప , పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, జేసీఎస్ ఇంచార్జి ప్రకాష్ రెడ్డి,స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళిత అభ్యున్నతితో దేశాభివృద్ధి సాధ్యం

- యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు

విశాలాంధ్ర - గూడూరు : దేశంలో అట్టడుగు స్థాయిలో ఉన్న దళితుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో అభిమానులు, విద్యార్థులు, ఫోరం సభ్యుల నడుమ రవిరాఘవేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవి రాఘవేంద్ర కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అభిమానులు, మిత్రులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోరం ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. దళితుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పాలకులు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. తనపై ఎంత అభిమానంతో పుట్టిన రోజు వేడుకలు ఏర్పాటు చేసిన వారందరికీ రుణపడి ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో మా సంస్థ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎప్పుడు ఎవరికీ ఏ ఇబ్బంది కలిగినా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు అభిమానులు ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, మాకాని వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పెంచలయ్య, వెంకట రమణయ్య, మణికుమార్, అయ్యప్ప, శ్రీనివాసులు, పారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు ఏఎన్ఎంపై వేటు

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘించినందుకు ఇదివరకే కుప్పం నియోజకవర్గంలో ఇద్దరిపై వేటు పడగా తాజాగా బుధవారం మరో ఏఎన్ఎం ను జిల్లా కలెక్టర్ షన్మోహన్ సస్పెండ్ చేశారు.చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చౌడేపల్లి 2 సచివాలయంలో రెగ్యులర్ ఏఎన్ఎం గా పనిచేస్తున్న బి.లత ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ఉల్లంఘించిన కారణంగా ఏఎన్ఎం ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు . ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిడిపిలో చేరిన కో ఆప్షన్ సభ్యుడు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు కోలా కిరణ్ బుధవారం చిత్తూరు టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కోలా కిరణ్ ఆధ్వర్యంలో నగరంలోని రామ్ నగర్ కాలనీ నుంచి పలువురు కార్యకర్తలు ర్యాలీగా వచ్చి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కోలా కిరణ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విజన్, చిత్తూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ సేవా కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలోపలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు పంచాయతీలలో కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలంలోని పలు పంచాయతీలలో కేంద్ర బలగాల తో స్థానిక పోలీసు అధికారులు కవాతు నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు బుధవారం మండల పరిధిలోని దాసుకుప్పం, చిరునం బూదూరు, మదనంబేడు తదితర ప్రాంతాల్లోని ప్రధాన వీధుల్లో స్థానిక సీఐ దివాకర్ రెడ్డి,ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.ప్రతి ఓటరు పోలింగ్ బూత్కి వెళ్లి వారి ఓటును నిర్భయంగా వేసుకోవచ్చు అని అన్నారు.అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల నిఘా ఉంటుందన్నారు.ఇప్పటికే గుర్తించిన సమసాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఓటరు వారి ఓటు హక్కును వినియోగించడం ద్వారా సమర్థవం తమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు.ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి భద్రత కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తామన్నారు.

భారీగా యువత టిడిపిలో చేరిక

విశాలాంధ్ర -వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డా థామస్ ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండల కేంద్రం లోని యువత భారీగా టిడిపి కండువా కప్పుకున్నారు. బుధవారం పుత్తూరు లోని థామస్ నివాసంలో కలసి యువతకు మంచి భవిష్యత్తు కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని,టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే యువత కు ఉద్యోగాలు వస్తాయని సంకల్పంతో టిడిపి లో చేరుతున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ వెదురుకుప్పం మండల కేంద్రం లో ఎలాంటి సమస్య వున్నా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.పార్టీ కండువాలు కప్పుకున్న యువత టీడీపీ కోసం సైనికుల్లా పనిచేసి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్నా యుగుందర్,నియోజకవర్గ యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చందు,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు చాణిక్య ప్రతాప్,ప్రభు,ముత్తు,దయ ప్రవీణ్,ముని తదితరులు పాల్గొన్నారు.

అగర్వాల్ ఐ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పలమనేరు : డాక్టర్ అగర్వాల్ ఐ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ పాల్గొని లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డా. అగర్వాల్ ఐ క్లినిక్ సేవలు పట్టణ ప్రజలు వినియోగి ంచుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. అగర్వాల్ ఐ క్లినిక్ వైస్ ప్రెసి డెంట్ గణేష్ అగర్వాల్ మరియు మెడికల్ డైరెక్టర్ వంశీధర్ రెడ్డి మరియు మేనేజర్ శివనాగేశ్వరావు, వైసిపినాయకులుప్రహల్లాద చలపతి రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు

కుప్పం ప్రజా శ్రేయస్సుకోసం కృషి : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : యామ గానిపల్లి పంచాయతీలోని సరిగప్ప కొట్టాలు గ్రామంలో కుప్పం నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కె. ఆర్.జె భరత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజా శ్రేయస్సుకోసం నిర్విరామం కట్టుబడి ఉంటానని, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్క అవకాశం ఇవ్వండి అని, జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ మంచి జరిగిందన్నారు.చంద్రబాబు 40 ఏళ్ళు కుప్పం నుంచి ప్రాతినిత్యం వహించి కుప్పం కి చేసింది శూన్యం అన్నారు. కుప్పం ప్రజల్ని ఓట్లకోసం మాత్రమే వాడుకొన్నారని ప్రజలకు చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమంలో రెస్కో చైర్మన్ సెంథిల్, జడ్పీటీసీ కృష్ణమూర్తి, పిఏసిఎస్ చైర్మన్ కృష్ణమూర్తి, మునెప్ప, ఈశ్వర్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవం ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణం నిర్వహించి 17-25 వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు, 16వ తేదీ వరకు జరిగే శ్రీవారి రాష్ట్ర ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి అధికారులను కోరారు. ఏప్రిల్ 22న సీతా రామ కల్యాణోత్సవం.తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో బుధవారం అన్ని శాఖల జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహకిషోర్‌తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్నప్రసాదం, తాగునీరందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు హాజరైన వేలాది మంది భక్తులకు నీరు మరియు వెన్న పాలు.భక్తుల నడక మార్గంలో కూల్ పెయింటింగ్, కూల్ షెల్టర్లు, రథం, వాహనాల నిర్వహణకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, తలంబ్రాలు ప్యాకెట్లు సిద్ధం చేసేందుకు 300 మంది శ్రీవారి సేవకులు, కల్యాణం రోజున 2000 మంది సేవకులను నియమించడం తదితర కార్యక్రమాల్లో భాగంగా ఉన్నాయి.అంబులెన్స్‌లు ఉంచడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల నిల్వ, సాంస్కృతిక కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళిక, ప్రజా రవాణా, పార్కింగ్ మరియు వసతి వంటి వైద్య సదుపాయాలపై కూడా ఆయన సమీక్షించారు. దివ్య కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు వైఎస్ఆర్ కడప జిల్లా అధికారులతో టీటీడీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు.ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈలు జగదీశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్టేట్ అధికారి గుణభూషణరెడ్డి, డీఈవోలు నటేష్‌బాబు, ప్రశాంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 54 మంది విద్యార్థుల ఎంపిక



విశాలాంధ్ర - కార్వేటి నగరం : పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈ నెల 16 వ తేదీ నిర్వహించిన మెగా జాబ్ ఫెస్ట్ నందు కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు 74 మంది పాల్గొనగా, 54 మంది విద్యార్థులు జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి తెలిపారు. జాబ్ మేళాలో ఎంగ్ ఇండియా, జీకే హెచ్ఆర్ సొల్యూషన్స్, క్వస్ కంపెనీ ఉద్యోగాలకు సంబంధించి బుధవారం ధ్రువీకరణ పత్రాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేకేసీ, ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థల ద్వారా ఇస్తున్న ఉపాధికాశాలను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ సి.ఎస్.లత, జేకేసీ మెంటార్ టి.లోకేశ్వర్, అధ్యాపకులు ధనంజయ రెడ్డి, సుబ్బారావు, హరిబాబు, పీడీ జోగి ప్రసాద్, లావణ్య, అన్బులగన్, భార్గవి, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు ఉన్నారు.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జాతీయ సదస్సు

(ఫోటో 58)

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి మరియు అరబిందో సొసైటీ తిరుపతి బ్రాంచ్ కలిసి శ్రీ అరబిందోపనిషద్ అనే అంశంమీద జాతీయ సదస్సు సెమినార్ హాల్ హ్యూమానిటీస్ బ్లాక్ ఎస్.పి.ఎం.వి.వి. తిరుపతి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డి. భారతి మాట్లాడుతూ అరవిందోపనిషత్ గురించి వారు అరవిందుల వారి యోగాంశాలు అతని జీవితంలోని ఆధ్యాత్మిక అంశాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీముడుగు శ్రీనివాసుల మాట్లాడుతూ ఈ దేశంలో స్కిల్స్‌కి సమస్య లేదని విలువలకు సమస్య ఉందని వారు వాపోయారు.ఉపనిషత్తులు,భగవద్గీత పారాయణం చేయాలని తెలిపారు.అరవిందుల సనాతనధర్మంలో తెలియజేసినట్లు యువత తమ జీవితాన్ని తామే పునరుద్ధరించుకోవలన్న అంశాన్ని తెలియజేశారు.ముందు మనిషి తనలోకి తాను వెళ్లి అన్వేషణ చేయాలని శ్రీ అరవిందులవారి జీవితాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కె.రంగనాథము గారు మాట్లాడుతూ అరవిందో సొసైటీ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ జె.కాత్యాయని గారు మాట్లాడుతూ అతిథులను పరిచయం చేశారు.యోగాలు ఎలా అలవర్చుకొని మన జీవితాన్ని ఎలా సార్థకం చేసుకోవాలో వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రొ.టి.నాగరజని మాట్లాడుతూ శ్రీ అరవిందుల వారి పూర్ణయోగసాధన అనే అంశం మీద మాట్లాడుతూ ఆసనాలు, ప్రాణాయామాలు మొదలైనవి ప్రాణశక్తిని నియంత్రిస్తాయి అని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని డీన్ స్టూడెంట్ అఫైర్స్,డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, తెలుగు స్టడీస్, ఉమెన్ స్టడీస్ కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. అందులో తెలుగు శాఖ ప్రథమ సంవత్సర విద్యార్థులు,ఎ.ప్రత్యూష- శ్రీ అరవిందుల జీవనయానం,జి.వాణి - శ్రీ అరవిందులు - ఒక విప్లవ జాతీయ వాది ఎ. ప్రసూష - సాంప్రదాయ యోగాలు మరియు శ్రీ అరవిందుల సమగ్ర యోగము ఎం.మధుయామిని- శ్రీ అరవిందుల సమగ్ర యోగా యొక్క ముందస్తుఅవసరాలు ఎస్. గీతాంజలి- శ్రీ అరవిందుల సమగ్ర యోగాలో త్రిస్థాయి రూపాంతరీకరణము పి.శ్రావణి - శ్రీ మాతారవిందుల చిహ్నాలు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. ఎం.మౌనిక - శ్రీమాతారవిందుల ఆధ్యాత్మిక సహకారీ కె.చందన- లైఫ్ స్కెచ్ ఆఫ్ శ్రీ అరబిందోఈ కార్యక్రమంలో ఆంగ్లశాఖ పరిశోధక విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు.జి.భార్గవి -పి.ఎస్.పి.రత్న మంజూష -శిరీష- కె.టి.ఎల్.హారిత - జి.జస్వింత శిలోహ్ - ఎన్.హేమావతి - ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ సెకండ్ ఇయర్ ఎంఏ విద్యార్థిని పత్ర సమర్పణ చేశారు.పి.వి.ఎస్. పార్వతి హారిక - ఆచార్య డి.భారతి చేతుల మీదుగా జ్ఞాపిక ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై .సుభాషిని స్వాగతం పలుకగా డాక్టర్ రవి వందన సమర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.డి.యువశ్రీ , ఆచార్య యం.నీరజ , డాక్టర్.పి.నీరజ , డాక్టర్.బి .లక్ష్మీ ప్రియా తదితర అధ్యాపకులు వివిధ శాఖల విద్యార్థులు పాల్గొని సభను విజయవంతంగా ముగించారు.

బిసిల గొంతు కోస్తున్న జగన్ రెడ్డి ?

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పీఠం ఎక్కడానికి బడుగు బలహీన వర్గాలను రకరకాల జిమ్మిక్కులతో మోసం చేసి ఓట్లు దండుకున్న జగన్మోహన్ రెడ్డి తన అవసరం తీరగానే బిసి ల గొంతు కోస్తున్నాడని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు ఆరోపించారు.అభిమానించే నాయకుల సభలకు వెళ్లడమే పెద్ద తప్పు అయినట్లు, ప్రకాశం జిల్లాకు చెందిన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, బిసి నాయకుడు పాముల అయిలయ్యను అతి కిరాతకంగా గొడ్డలితో దాడి చేసి చంపడం చూస్తుంటే జగన్ రెడ్డికి మరియు అతని కార్యకర్తలకు మనుషుల ప్రాణాలంటే విలువ లేదని తెలుస్తోందని ఆరోపించారు.ఇదేవిధంగా తమ తప్పులను ఎత్తి చూపుతూ, తమ అక్రమాలను ప్రజల ముందుకు తెచ్చి తమను దోషిగా ప్రజల ముందు నిలబెడుతున్నాడన్న అక్కసుతో తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షణ్ముగ రెడ్డిపై పుత్తూరులో మంత్రి రోజా అనుచరులు పైశాచికంగా దాడి చేయడం దారుణం అని ఖండించారు.అతి కిరాతకమైన ఫ్యాక్షనిస్టుగా ముద్రపడిన రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న ఈ సి.యం.కి ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నా చీమకుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు.ప్రజా పాలకులు అని ఎన్నుకుంటే ప్రజల పాలిట రాక్షసుల్లా తయారయ్యారని, అటువంటి వైసీపీ ఎమ్మెల్యేలు మరియు మంత్రుల పనిబట్టే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు.సొంత బాబాయ్ ని చంపిన వారికి సాధారణ మనుషులను చంపడం అంటే లెక్క లేని పని అని, అటువంటి కిరాతక జగన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తరిమేద్దాం రండి అని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, చిల్లకూరు మణి, చెంబేటి బాలయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వాలంటీరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం మేర్లపాకకు చెందిన వాలంటీరు తోటకూర దర్శక్ బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా దర్శక్ తెలిపారు.

'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : "జగనన్న పాలనలో ప్రజలు అందరికీ చెప్పలేనంత మేలు జరిగింది.. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుంది.. అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయునిగా ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్ ను నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించాలని.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగు పెట్టిస్తారు.. " అంటూ చెవిరెడ్డి లక్ష్మీ విన్నవించారు.తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీలో 'మీతోనే..మీ మోహిత్ ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ రెట్టింపు ఉత్సాహం నింపిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్ ను ఆశీర్వదిస్తామని, కరోనా సమయంలో తమకు చేసిన సాయం ఎన్నటికీ మరవలేమని ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా చెవిరెడ్డి లక్ష్మీ వెంట ప్రతి ఇల్లు తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరిహద్దు రవాణా శాఖ చెక్ పోస్టు మూసివేత

విశాలాంధ్ర - తడ : ఆంధ్ర తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన భీములవారిపాలెం వద్ద దశాబ్దాలు పాటుగా ఉన్నటువంటి రవాణా శాఖ తనిఖీ కేంద్రం మూతపడింది ఆన్లైన్ లావాదేవీలు ప్రారంభం కావడంతో సరిహద్దు చెక్ పోస్ట్ అవసరం లేదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించి రవాణా శాఖ చెక్ పోస్ట్ సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు తడ చెక్ పోస్ట్ నుండి కూడా రవాణా శాఖ కార్యాలయానికి సిబ్బందిని బదిలీ చేయడంతో పాటు తనిఖీ కేంద్రంలో ఉన్న సామగ్రిని కూడా బుధవారం గూడూరు రవాణా శాఖ కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది . రవాణా శాఖ అధికారులు ఆర్టీవో చెక్పోస్ట్ మూత వేయబడింది అంటూ బోర్డును ఏర్పాటుచేశారు.

ఎన్నికల నోడల్ అధికారులు

పక్కా ప్రణాళికతో విధులు నిర్వర్తించాలి

– జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల జిల్లా స్థాయి నోడల్ అధికారులు వారి విధులపై పూర్తి స్థాయి అవగాహనతో పక్కా ప్రణాళికతో విధులు నిర్వర్తించాలని,ఎట్టి పరిస్థితిలో అలసత్వం ఉండరాదని, ఎన్నికలకు చెందిన పలు అంశాల టైంలైన్ చార్ట్ పై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ అవగాహన కల్పించి పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ నోడల్ అధికారిగా వారికి కేటాయించిన విధులపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఆకళింపు చేసుకొని అప్రమత్తంగా నోడల్ అధికారులు వ్యవహరిం చాలని సూచించారు. సి - విజిల్ లో అందిన ఫిర్యాదులు ఎన్నికల సంఘం సూచించిన 100 నిమిషాల్లో పరిష్కరించాలి అని సూచించారు. ఎంసిసి ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని, తప్పని సరిగా చర్యలు ఉంటాయని, అధికారులు అందరూ ఎంతో అప్రమ త్తంగా వ్యవహరించాలి అని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యంలో రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎటువంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించరాదని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి లిక్కరు, ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటుతో సరిహద్దు ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన చెక్ పోస్టులు ఉన్న చోట వెబ్ కాస్టింగ్ ద్వారా ఈసిఐ, సిఈఓ ఏపీ, జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ నిరంతర పరిశీలన ఉంటుందని తెలిపారు. కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఎన్నికలకు సంబందించిన వివిధ అంశాలపై వాటి టైం లైన్ చార్ట్ పై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కులశేఖర్, ఎన్నికల విధులు కేటాయిం చబడిన వివిధ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర– తిరుపతి : శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల 64వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎస్వీ వేదిక్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య రాణి సదాశివమూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎం. ఉమాముద్దుబాల అధ్యక్షత వహించారు. టిటిడి అందిస్తున్న ప్రోత్సాహంతో కళాశాల దినదినాభివృద్ధి చెంది అత్యుత్తమ విద్యాసంస్థగా ప్రత్యేక స్థానంలో వుందన్నారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న దేవస్థానం విద్యాశాఖాధికారి డా॥ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ కళల పరిరక్షణతో పాటు వ్యాప్తికి ఎస్వీ సంగీత కళాశాల ఎంతో కృషి చేస్తున్నదని కొనియాడారు. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వినుకొండ సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంగీత,నృత్య కళాశాల అధ్యాపకులతో పాటు ఎస్వీ నాదస్వర, డోలు పాఠశాల హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూట్ ఈశ్వరమ్మ, డోలు హెచ్ఓడి వై.ఎల్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సంగీత, నాట్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

శ్రీసిటీని సందర్శించిన బెల్జియం రాయబారి

విశాలాంధ్ర– సత్యవేడు: భారత్ లోని బెల్జియం రాయబారి డిడియర్ వాండర్‌హాసెల్ట్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, ఇక్కడ ప్రపంచశ్రేణి మౌలిక వసతులు, ప్రత్యేకతలు, వేగవంతమైన పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. వివిధ రంగాల ప్రపంచ పెట్టుబడిదారులను ఆకట్టుకోవడానికి శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం,వేగవంతమైన వృద్ధి ప్రధాన కారణాలుగా డాక్టర్ సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. బెల్జియంకు చెందిన వెర్మీరెన్‌తో సహా 29 దేశాల నుండి 220కి పైగా ప్రముఖ కంపెనీలకు నిలయంగా, భారతదేశంలో ప్రముఖ తయారీ కేంద్రంగా శ్రీసిటీ స్థానం దక్కించుకుందని పేర్కొన్నారు. శ్రీసిటీ ప్రగతి, మౌలిక సదుపాయాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన వాండర్‌హాసెల్ట్, నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వంటి పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. శ్రీసిటీ వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ చాలా బాగుందని కితాబిచ్చారు. చిన్న, మధ్య తరగతి వ్యాపారాలకు సైతం ఇది అనువుగా ఉంటుందన్నారు. భారత్ లో పెట్టుబడులు పెట్టాలనుకునే మరిన్ని బెల్జియన్ కంపెనీలకు తాను శ్రీసిటీని పరిచయం చేస్తానని చెప్పారు. దీనిపై స్పందించిన డాక్టర్ సన్నారెడ్డి,గణనీయమైన సంఖ్యలో బెల్జియం సంస్థలు ఆసక్తి చూపితే, ప్రత్యేక బెల్జియం పారిశ్రామిక క్లస్టర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీలోని బెల్జియన్ కు చెందిన వైద్య పరికరాల తయారీ పరిశ్రమ వెర్మీరెన్ ఇండియా రిహాబ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాండర్‌హాసెల్ట్ సందర్శించారు. వెర్మీరెన్ గ్రూప్ చైర్మన్ సీఈఓ పాట్రిక్ వెర్మీరెన్, మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రియాజ్ ఖాద్రీ ఆయనకు స్వాగతం పలికి, కంపెనీ ఉత్పత్తులు, వృద్ధి గురించి వివరించారు. అనంతరం,వెర్మీరెన్ ప్లాంట్ నాల్గవ దశ విస్తరణకు అంబాసిడర్ వాండర్‌హాసెల్ట్ లాంఛనంగా శంకుస్థాపన చేశారు. శ్రీసిటీ ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా బెల్జియం, భారతదేశం మధ్య సహకారాన్ని, ఆర్థిక వృద్ధిని పెంపొందించడం ఈ పర్యటన ఉద్దేశ్యం కాగా, రాయబారితో పాటు బెల్జియంలోని ఫ్లాండర్స్ రీజియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషనర్ జయంత్ నడిగర్ కూడా పాల్గొన్నారు.

అనుమతి లేనిదే సభలు, ర్యాలీలు నిర్వహించొద్దు

– జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ఎలాంటి పర్మిషన్ లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు చిత్తూరు నియోజకవర్గం కు సంబంధించి రాజకీయ పార్టీ నాయకులు, ప్రవేట్ ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం తో 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచార సామగ్రి, ప్రచారాలు ర్యాలీలు సమావేశాలు నిర్వహించుకోవాన్నా అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 సాయంత్రం నుండి ఎన్నికల కోడ్ ఆములలో ఉందని తెలిపారు. వాహనాలు, లౌడు స్పీకర్లు, ర్యాలీలు సమావేశాలు ఇంటింటికి ప్రచారం సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి నియోజకవర్గాల ఆర్ ఓ ల నుండి 24 గంటల ముందుగా పర్మిషన్ పొందాలన్నారు. నేరుగా ఆర్ ఓ కు దరఖాస్తులు అందజేసి లేదా సువిదా యాప్ ద్వారా పర్మిషన్ పొందిన తర్వాత నే మీ కార్యక్రమాలు నిర్వహించే కోవలన్నారు. పర్మిషన్ లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల కు ప్రచార సామాగ్రికి సంబంధించి ముందుగానే జిల్లా కలెక్టరేట్ స్పందన హాల్ నందు ఉన్న యం సి యం సి కమిటీ నుండి పర్మిషన్ తీసుకున్న తర్వాత నే ప్రింటింగ్ ప్రెస్ ల నుండి పంపలేటెస్,పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు తయ్యారు చేయించుకోవలన్నారు. ముఖ్య ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం ఏ రాజకీయ పార్టీలు అయిన సరే మీ వద్దకు వచ్చినప్పుడు యం సి యం సి కమిటీ నుండి పర్మిషన్ లేటర్లు తీసుకున్న తర్వాత నే ప్రింటింగ్ చేయించాలన్నారు. ఎన్ని కాపీలు, ఎన్ని పోస్టర్ లు ఫ్లెక్సీలు వాటి సైజు వంటి పూర్తి వివరాలు,మీ ప్రింటింగ్ ప్రెస్ పేరు తప్పని సరిగా ఉండాలన్నారు. ఇప్పటి నుండి ఏప్రిల్ 17 వ తేదీ వరకు చేసిన ఖర్చులను సంబందించిన పార్టీల కు జమచేయడం జరుగుతుం దని, అభ్యర్థులు నామినేషన్లు వేసిన అప్పటి నుండి అయ్యిన ఖర్చులు సంబందితా అభ్యర్థికి జమచేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రచార సమయం సమావేశాలలో వ్యక్తులను లేదా కులాన్ని,మతాన్ని కించపరిసే విందగా మాట్లాడకూడదని తెలిపారు,ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు సంబందించి 5 మంది పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రోజు నియోజకవర్గం పరిధిలో ఎన్నికల కు సంబంధించి సమాచారాన్ని ప్రెస్ రిలీజ్ చేయాలని సంబందితా ఆర్ ఓ లను ఏ ఈ ఆర్ ల కు చూచించారు. అనంతరం ఎస్ వి సెట్ ఇంజనీరింగ్ కళాశాల లో 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవియంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలను, వాహనాల పార్కింగ్ స్థలాలను చిత్తూరు ఆర్డీ ఓ చిన్నయ్య తో కలసి పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె.అరుణ,యం సమాచార శాఖ ఇంచార్జి డి ఐ పి ఆర్ ఓ .బి.పద్మజ,డి పి ఓ.లక్ష్మి, ఏ ఈ ఆర్ ఓ లు, రాజకీయ పార్టీల నాయకులు,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ప్రచారాన్ని అడ్డుకున్న అధికారులు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం పర్యటిస్తున్న మాజీ మంత్రి శ్రీ. ఎన్. అమరనాథ రెడ్డి ని అనుమతి లేదంటూ అధికారులు అడ్డుకున్నారు. మండల అధికారులు, పోలీసులు తన ప్రచారాన్ని అడ్డుకోవడంతో ఆయన వెంటనే పలమనేరు ఆర్డిఓ తో సంప్రదించారు. ప్రచారానికి సంబంధించి సమాచారాన్ని ముందు రోజే ఆర్డీవోకు తెలియజేయడం జరిగిందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తెలిపారు వాహనాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అయితే అధికారికంగా అనుమతి రావడం ఆలస్యమైందని అన్నారు. ఎన్నికల నియమావలి కి విరుద్ధంగా తాము ప్రచారం జరుపబోమని అధికారులు విజ్ఞప్తి మేరకు ఆయన వెంటనే తన ప్రచారాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కిషోర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.